నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**CHANGE OF NAME**

I, CHITKESHI SRINIVAS S/O. CHITKESHI RAMESH, H.NO. 1-3-132/4/1, SHASTRI NAGAR, NIRMAL HERE BY DECLARE THAT I HAVE CHANGED MY MINOR SON'S NAME FROM CHITKESHI ISHAAN (OLD NAME) TO CHITKESHI ISHAAN SAI (NEW NAME)

**CHANGE OF NAME**

I, CHITKESHI SRINIVAS S/O. CHITKESHI RAMESH, H.NO. 1-3-132/4/1, SHASTRI NAGAR, NIRMAL HERE BY DECLARE THAT I HAVE CHANGED MY MINOR SON'S NAME FROM CHITKESHI VIHAAN (OLD NAME) TO CHITKESHI VIHAAN SAI (NEW NAME)

**CHANGE OF NAME**

I, SULTANA THARANI W/o. BARKAT ALI THARANI R/o. H.No.10-141/1, Khoja Colony, Adarshnagar, Mavala Adilabad, That my Son "BATIN" Holding Passport No.S1064581 Dt.11-05-2018 to 10-05-2023, Issued at Hyderabad, That hereby Change my Son's Name as "THARANI BATIN" As per his documents. Hence Declared

**CHANGE OF NAME**

★ I, ALENKI SRINIVAS (OLD NAME), S/o. Alenki Sathaiah, R/o.H No 1-1/19, Laxmi Nagar, Mancherial- 504208, TS. changed my name as ALLENKI SRINIVAS (new name) S/o. ALLENKI SATHAIAH.
NT-320798

★ I, ALENKI VANI (OLD NAME) W/O ALENKI SRINIVAS, R/o. HNo 1-1/19, Laxmi nagar, Mancherial- 504208, TS. changed my name as ALLENKI VANI (new name) W/o.ALLENKI SRINIVAS.
NT-320798

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# ఆమెకు అందలం

- మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు
- ఉమ్మడి జిల్లాలో 22.21 లక్షల ఓటర్లు
- పురుషుల కంటే వారే అధికం

మంచిర్యాల, నవంబర్ 14(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపీట వేసింది. గడిచిన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. ఆడపిల్ల పుడితే కేసీఆర్ కిట్టు, ఆడబిడ్డ పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, విధి వంచిత ఒంటరి మహిళలకు పింఛన్, స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలకు రుణాలు, మహిళలకు పోషకాహారం అందించే ఆరోగ్య లక్ష్మి, ప్రభుత్వ దవాఖానల్లో స్త్రీ ఆరోగ్య సమస్యల చూసేందుకు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ, బీడీ కార్మిక మహిళలకు, వృద్ధులకు ఆసరా పింఛన్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ ఆడబిడ్డల కోసం అమలు చేస్తున్నది. అన్నింటి కన్నా ముఖ్యంగా ఆడవాళ్లు ఎందులోనూ మగవారికి తక్కువ కాదనే ఉద్దేశంతో స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నది. ఈ తరహా నిర్ణయం తీసుకున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. ఆడవాళ్లంటే కేవలం వంటింటికే పరిమితం కాదు.. అన్ని రంగాల్లోనూ వారు సత్తా చాటగలరని నిరూపిస్తున్నది. కాగా మహిళల కోసం మరో అద్భుతమైన పథకాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చేర్చారు. పేద మహిళలకు ప్రతి నెల రూ. 2500 ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మహిళల సంక్షేమం, రాజకీయ, ఆర్థిక రంగాల్లో వారి పురోగతికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై మహిళలకు మక్కువ పెరుగుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళలు కీలకంగా మారనున్నారు. వారు ఎవరికి సపోర్ట్ చేస్తే ఆ పార్టీ ఎన్నికల్లో గెలవడం ఖాయంగా కనిపిస్తున్నది. జిల్లాలో పది నియోజకవర్గాలు ఉంటే అందులో 9 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో మూడోసారి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నారీమణులు జై కొడుతున్నారు. ఈ సందర్భంగా గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణ సర్కారు ద్వారా లబ్ధిపొందిన నారీమణులను 'నమస్తే తెలంగాణ' పలకరించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

## ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జెండర్లు | సర్వీస్ ఓటర్లు | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| సిర్పూర్ | 1,11,924 | 1,11,039 | 10 | 290 | 2,23,263 |
| చెన్నూర్ | 91,969 | 92,141 | 07 | 133 | 1,84,250 |
| బెల్లంపల్లి | 84,790 | 84,796 | 12 | 161 | 1,69,759 |
| మంచిర్యాల | 1,31,871 | 1,32,292 | 23 | 333 | 2,64,519 |
| ఆసిఫాబాద్ | 1,11,878 | 1,12,766 | 17 | 114 | 2,24,775 |
| ఖానాపూర్ | 1,06,985 | 1,10,667 | 13 | 416 | 2,18,081 |
| ఆదిలాబాద్ | 1,15,835 | 1,19,908 | 05 | 233 | 2,35,981 |
| బోథ్ | 1,00,656 | 1,06,031 | 03 | 546 | 2,07,236 |
| నిర్మల్ | 1,17,563 | 1,29,914 | 18 | 242 | 2,47,737 |
| ముథోల్ | 1,19,910 | 1,26,102 | 18 | 272 | 2,46,302 |
| మొత్తం | 10,93,381 | 11,25,656 | 126 | 2,740 | 22,21,903 |

### ❖ ఆరోగ్య లక్ష్మి.. నిరుపేదలకు వరం..



*నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 14 : గర్భిణుల్లో రక్తహీనతను నివారించేందుకు, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకం చాలా బాగుంది. అంగన్‌వాడీ కేంద్రంలో నిత్యం ఆకు కూరలు, కాయగూరలు, పప్పు, గుడ్లతో కూడిన ఆహారం అందిస్తున్నారు. రుచికరమైన భోజనం పెడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మాతా శిశు ఆరోగ్యానికి అనేక పథకాలు తీసుకువచ్చారు. నిత్యం నేను అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకుంటున్నా. ఇక్కడ రుచికరమైన భోజనంతో పాటు పాలు, గుడ్లు అందిస్తున్నారు. చిన్నారులకు బాలామృతం ఇస్తున్నారు. నిరు పేదలకు ఈ పథకం వరం.*

**- కే శ్రీలత, ఖానాపూర్**

### ❖ ఆరోగ్య మహిళతో భరోసా..



*నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 14 : నేను గైనిక్ సమస్యతో బాధపడుతున్నా. ప్రైవేటు దవాఖానకు పోతే ఆర్థిక భారం పడుతున్నది. పట్టణంలోని బంగల్‌పేట ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళ క్లినిక్ ఏర్పాటు చేశారు. మాకు అందుబాటులో ఉండడంతో ఇక్కడికి వచ్చా. ఇక్కడ ప్రత్యేకంగా గైనకాలజీ వైద్య నిపుణులు ఉన్నారు. ఆసుపత్రిలో రక్త పరీక్షలతో బీపీ, ఇతర పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. మహిళల సమస్యలు మహిళలకే చెప్పడం బాగుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా శిశు ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నది. తెలంగాణ సర్కారు ఎక్కడా లేని విధంగా ఆరోగ్య మహిళా క్లినిక్‌లు ఏర్పాటు చేయడం సంతోషకరం. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య భరోసా కల్పిస్తుంది.*

**- కల్పన, గాంధీచౌక్, నిర్మల్**

### ❖ మా కుటుంబానికి పెద్ద దిక్కు..



*నిర్మల్ టౌన్, నవంబర్ 14 : మాది నిర్మల్ పట్టణంలోని బోయవాడ. మా ఆయన నర్సయ్య చేపలు పడితేనే కుటుంబం గడిచేది. ఎక్కడెక్కడికో వెళ్లి చెరువులో చేపలను పడితే అమ్ముకోగా వచ్చిన పైసలతోటే పొట్ట పోసుకునే వాళ్లం. ఒక్క సీజన్‌లోనే చేపలు ఉంటుండే. మిగతా కాలంలో వేరే పనులు చేసుకునే వాళ్లం. ఇదంతా తెలంగాణ రాకముందు. తెలంగాణ వచ్చినంక మా బతుకులు మారినయ్. చెరువులు, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉండడంతో ఏడాదంతా చేపలతోనే జీవనోపాధి పొందుతున్నం. 2020లోనే తెలంగాణ ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో మా ఆయనకు బండి అందించింది. మాకు ముగ్గురు ఆడబిడ్డలే. పెద్దబిడ్డ పెళ్లి చేసినప్పుడు కల్యాణలక్ష్మి లేకుండె. రెండో బిడ్డ అభిసారికకు 2020లో పెండ్లి చేసినం. కల్యాణలక్ష్మి కింద రూ. 1,01,116 అందింది. మళ్లీ మా ఆయన మత్స్యశాఖ ఆధ్వర్యంలో పెద్ద వాహనానికి దరఖాస్తు చేసుకుంటే రూ.10 లక్షలతో ట్రాన్స్‌పోర్ట్ వాహనం మంజూరైంది. పట్టిన చేపలను అందులోనే మార్కెట్‌కు తీసుకపోయి అమ్ముతున్నడు. నేను బీడీలు చుడుతా. నాకూ తెలంగాణ సర్కారు రూ.2,016 పింఛన్ ఇస్తున్నది. అన్ని పథకాలు మాకు వర్తించినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకే ఈ సారి మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తాం.*

**- తోకల నర్సమ్మ, బోయవాడ**

### ❖ కేసీఆర్ సార్ మంచిగుండాలె..



*తాంసి, నవంబర్ 14 : మా సొంటి ఒంటరిగా ఉండే ఆడోళ్ల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ గీ పథకం తీసుకొచ్చుడు షానా బాగుంది. నెలకోసారి సారు పేరు జెప్పుకొని 2016 రూపాలు తీసుకుంటున్నాం. ఏదో రకంగా మా కడుపు నింపుకోవడానికి ఉపయోగపడుతున్నయ్. ఎన్నో పెబుత్వాలొచ్చినా. మమ్ముల్ని పట్టించుకున్నోడే లేడు. మాలాగే ఎంతో మందిని ఆదుకుంటున్న కేసీఆర్ సారు మంచిగుండాలె. ఆయనిచ్చే నెల పింఛన్‌తోనే ఇంత కలో గంజో తాగుతున్న. సీఎం కేసీఆర్‌కు మేం ఎప్పుడూ రుణపడి ఉంటాం.*

**- మగ్గిడి అంజలి, హస్నాపూర్**

## బీజేపీ నాయకుడిపై కేసు

ఎదులాపురం, నవంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ బీజేపీ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జోగు రామన్న ఫొటోను రాక్షసుడి లాగా మార్ఫింగ్ చేసి, బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ బాణం వేసి సంహరిస్తున్నట్లు చిత్రీకరించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వీ ఉమేందర్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పద్మావర్ రాకేశ్ తన ఫోన్‌లో జోగు రామన్న, పాయల్ శంకర్ ఫొటోలను మార్ఫింగ్ చేశాడు. సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. రెండు కులాలు, పార్టీల మధ్య చిచ్చుపెట్టి గొడవలు సృష్టించడానికి ప్రయత్నించాడు. స్థానికుడు వాగ్మారే ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పద్మావర్ రాకేశ్‌పై వన్ టౌన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## 'కంది'పోతావ్.. జాగ్రత్త..

ఆదిలాబాద్, నవంబర్ 14(నమస్తే తెలంగాణ) ః ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని, లేకపోతే చెప్పు దెబ్బలు తింటాడని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత హెచ్చరించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కంది శ్రీనివాస్‌రెడ్డి నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని హితువుపలికారు. ప్రజా సేవ ముసుగులో ప్రజలను దోచుకునేందుకు వచ్చిన వ్యక్తి అన్నారు. గతంలో బీజేపీలో ఉన్న కంది కమలం పార్టీ అగ్రనేత సంతోష్‌జీ తన జేబులో ఉన్నారని, బీజేపీ టికెట్లు తాను ఇప్పిస్తానని చెప్పిన ఆయన మూడు నెలల్లో కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తాము డబ్బులు తీసుకున్నానని చెబుతున్న ఆయన తన మాటలను నిరూపించుకోవడానికి ఆదిలాబాద్‌లో ఏ చౌరస్తాకైనా రావాలని రోజు, సమయం ఆయన నిర్ణయించాలని సవాల్ విసిరారు. మహిళా అని చూడకుండా శూర్పణక్క ముక్కు కోయాలని అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గు చేటని, వ్యక్తిగత దూషణలు మానుకోవాలని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ప్రజల తరపున పోరాటం చేసినట్లు తెలిపారు. ప్రజా సేవ చేశానని చెప్పుకుంటున్న కంది శ్రీనివాస్ రెడ్డి కరోనా సమయంలో ఏమి చేశారని ప్రశ్నించారు. ఎంతో మంది పస్తులు ఉండి అల్లాడిన సమయంలో ఆయన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఎన్ఐర్ఐలు ఎంతో మంది సేవ చేశారని గుర్తు చేశారు. శ్రీనివాస్‌రెడ్డి డబ్బులున్నయనే అహంకారంతో వ్యవహరిస్తున్నారని, పార్టీ టికెట్‌ను, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కొనుగోలు చేసి డబ్బులతో ఏమైనా చేయవచ్చనే విధంగా డబ్బు మదంతో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దొంగ కంపెనీల పేరిట దోచుకుంటున్నారని డొల్ల కంపెనీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అమెరికా కంపెనీల్లో ఉద్యోగులను మోసం చేశారన్నారు. శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు చేయాలని రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి ఉన్నారు.

### బేల పోలీస్‌స్టేషన్‌లో కేసు

ఈనెల 12వ తేదీన ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని చెప్రాల గ్రామంలో శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తుల ఎదుట మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతను అనుచిత పదజాలంతో దూషించడంతో ఆమె ఫిర్యాదు మేరకు బేల పోలీస్‌స్టేషన్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డికి స్వతంత్ర అభ్యర్థి సంజీవ్‌రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్, మాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు.